ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 03 | జూన్ | 2024
పేజీలు 8

## త్యాగాలతో పునీతమైన తెలంగాణ : పువ్వాడ



సిపిఐ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

2లో

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

## అమరులకు ఘన నివాళి





తెలంగాణ 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. వాడ వాడలా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఖమ్మం కలెక్టరేట్‌లో కలెక్టర్ విపి గౌతమ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన సందేశంలో తెలంగాణ మరింత పురోభివృద్ధి చెందాలని అన్ని రంగాలలో పురోగమించాలని ఆకాంక్షించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రియాంక ఆలా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లోను జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఖమ్మం సిపిఐ కార్యాలయంలో సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అన్ని మండల ప్రభుత్వ కార్యాలయాల్లోను జాతీయ పతాకావిష్కరణ జరిగింది. తెలంగాణ సాధనోద్యమంలో అమరులైన వారికి ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా పలు చోట్ల ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

లోపలి పేజీల్లో

-ప్రజాపక్షం/ ఖమ్మం

## జాతీయ పతాకాల ఆవిష్కరణ





## మోడీ హ్యాట్రిక్ దేశానికి ప్రమాదం




**-కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుంది**
**-నిబద్ధతగల కమ్యూనిస్టు టివి చౌదరి**
**-సిపిఐ నేత బాగం హేమంతరావు**

ప్రజాపక్షం/ ఖమ్మం : 19వ లోక్‌సభ కు సంబంధించి జరిగిన ఎన్నికల్లో మోడీ మరోసారి విజయం సాధిస్తే దేశానికి ప్రమాదమని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి పెను ముప్పు పొంచి ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. టివి చౌదరి నాల్గవ వర్థంతి సభను ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో నిర్వహించారు. సభకు ముందు టివి చౌదరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యర్రాబాబు అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం కమ్యూనిస్టు పార్టీ ప్రజా ఉద్యమాలలో పని చేసిన టివి చౌదరి నిబద్ధత గల కమ్యూనిస్టు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్ణయాలను తు.చ తప్పకుండా అమలు చేయడంలో చౌదరి ముందు వరుసలో ఉంటారని హేమంతరావు తెలిపారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా కార్యదర్శిగా ప్రజా ఉద్యమాలకు

మిగతా 2లో..

## పటిష్ట భద్రత మధ్య ఓట్ల లెక్కింపు



**-ఎప్పటికప్పుడు వివరాల వెల్లడి**
**-లెక్కింపు కొరకు 1,500 మంది సిబ్బంది**
**-మీడియా సమావేశంలో వెల్లడించిన రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్**

ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మం లోక్‌సభ ఓట్ల లెక్కింపుకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఖమ్మం లోక్‌సభ నియోజక వర్గానికి సంబంధించి ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లులోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఆదివారం పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన మీడియా సమావేశంలో కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ లోక్‌సభ పరిధిలో ఏడు శాసన సభ సెగ్మెంట్లకు ఏడు కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేశామని పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కొరకు మరో హాల్ సిద్ధం చేశామని

మిగతా 2లో..

# మోడీ హ్యాట్రిక్ దేశానికి ప్రమాదం













**(మొదటిపేజీ తరువాయి)**
విశిష్ట సేవలందించారని ఆయన కార్యదర్శిగా ఉన్నప్పుడు జిల్లాలో సిపిఐ అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందన్నారు. గిరిప్రసాద్ , మహ్మద్ రజబ్అలీ, పువ్వాడ నాగేశ్వరరావు ల సహచర్యం టివి చౌదరిని అత్యుత్తమ కమ్యూనిస్టుగా తయారు చేసిందన్నారు. సంక్లిష్ట పరిస్థితుల్లో టివి చౌదరి లాంటి అమర వీరులను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా ఉద్యమాలను చేపట్టాలన్నారు. ప్రజా ఉద్యమ నిర్మాణమే టివి చౌదరికి మనమిచ్చే సరైన నివాళి అని హేమంతరావు తెలిపారు. దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని అందుకనుగుణంగా పార్టీ కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ముందస్తు సర్వేల ప్రకారం మళ్లీ మోడీ అధికారంలోకి వస్తే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు పోరాటాలు, త్యాగాలు తప్పక పోవచ్చునన్నారు. కార్పొరేట్ శక్తులు వాటి అనుకూలురు తప్ప మిగిలిన వారికి ఇబ్బందులు తప్పక పోవచ్చునని హేమంతరావు తెలిపారు. దేశంలో పరిస్థితులకు అనుగుణంగా ప్రజలను చైతన్యవంతులని చేస్తూ సమరశీల పోరాటాలతో కమ్యూనిస్టు పార్టీ నడపాలని అందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నివాళులర్పిస్తున్నామన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. చైతన్యపు గడ్డపై మతోన్మాద ప్రమాదం పొంచి ఉందని ఆయన తెలిపారు. ఈ సభలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా లు ప్రసంగించగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు లు పాల్గొన్నారు.

# పటిష్ట భద్రత మధ్య ఓట్ల లెక్కింపు

**(మొదటిపేజీ తరువాయి)**
మొత్తం ఎనిమిది హాళ్లలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ప్రతి హాల్‌లో 14 ఏర్పాటు చేశామని ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లెక్కింపు మాత్రం 18 జరుగుతుందని తెలిపారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ ఒక సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని ఆయన తెలిపారు. ఖమ్మం లోక్‌సభ పరిధిలో 16,31,039 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 12,41,135 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. 10,687 పోస్టల్ బ్యాలెట్లు ఉండగా 430 మంది ఈటిపిబిఎస్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. అశ్వారావుపేట సెగ్మెంట్‌లో 184 కేంద్రాలు ఉండగా కౌంటింగ్ ప్రక్రియ 13 రౌండ్లలో పూర్తవుతుందన్నారు. సత్తుపల్లి, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు వరుసగా 2,90,294 పోలింగ్ కేంద్రాలు ఉన్నందున 21 రౌండ్లలో కౌంటింగ్ పూర్తవుతుందన్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం వివి ప్యాట్లను ర్యాండమ్‌గా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 600 మంది కౌంటింగ్ సిబ్బంది 600 మంది సిలీంగ్ సహాయక సిబ్బంది, 250 మంది పోలీసులు మొత్తంగా 1,500 మంది ఎన్నికల లెక్కింపు ప్రక్రియలో విధులు నిర్వర్తించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 565 మంది ఏజెంట్లను బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రతిపాదించినట్లు తెలిపిన కలెక్టర్ వీరందరికి పాసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, లిక్విడ్ పదార్థాలు కౌంటింగ్‌లోకి అనుమతి లేదన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎల్ఈడిలు ఏర్పాటు చేసి ఫలితాలు ప్రదర్శించనున్నట్లు అలాగే కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, రైల్వే స్టేషన్, సత్తుపల్లి, వైరా బస్టాండ్ల వద్ద ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేసి ఫలితాలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఎన్‌కోర్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఎప్పటికప్పుడు ఫలితాలను వెబ్‌సైట్‌లో చూడవచ్చునని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక వైద్య శిబిరం, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉంటారని సిబ్బంది ఉదయం ఐదు గంటలకు ఏజెంట్లు ఆరు గంటలకు కౌంటింగ్ కేంద్రంకు చేరుకోవాలన్నారు. మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశామని జిల్లాలో వైరా, ఖమ్మం రూరల్, ఖమ్మం నగరంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించి భద్రతా దళాలను ఆ ప్రాంతంలో మోహరిస్తామన్నారు. మీడియా ప్రవేశాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశామని ఎన్నికల సంఘం జారీ చేసిన పాసులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎక్కడైనా కౌంటింగ్ తర్వాత ఘర్షణలు జరిగే అవకాశం ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని సిపి సునీల్ దత్ తెలిపారు.

# త్యాగాలతో పునీతమైన తెలంగాణ : పువ్వాడ

**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణతో కమ్యూనిస్టుల బంధం విడదీయలేనిదని కమ్యూనిస్టుల త్యాగాలతోనో, కన్నీటితోనో ఈనెల పునీతమైందని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. కమ్యూనిస్టుల త్యాగాలతోనే నిజాం రాజ్యం భారతదేశంలో అంతర్భగమైందని ఆరు దశాబ్దాల తర్వాత సిపిఐ మద్దతు పోరాటాలతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిందని ఆయన తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో పువ్వాడ నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణ రాష్ట్రానికి రాలేదని ఈ పరిస్థితుల్లో తెలంగాణ ప్రజల కష్టాలు, నష్టాలు అన్నింటికి మించి నిర్బంధాలను చూసి సిపిఐ తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందన్నారు. నాలుగు వేల మంది అమరుల బలిదానం తర్వాత తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైందని పువ్వాడ తెలిపారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు తర్వాత తెలంగాణలో 1969లో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వెల్లనూరుకున్నదని అనేక పోరాటాలు నడిచాయన్నారు. తెలంగాణ వెనకబాటు తనాన్ని సిపిఐ గుర్తించి ప్రత్యేక ప్యాకేజీ కోసం ఆందోళన నిర్వహించిందన్నారు. 2000 సంవత్సరం తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమానికి సిపిఐ జాతీయ సమితి పూర్తి మద్దతు ప్రకటించి ఆందోళనలో పాల్గొన్నదని పువ్వాడ తెలిపారు. సోనియా గాంధీ చివరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత పదేళ్ల బిఆర్ఎస్ పాలన ప్రజల ఆకాంక్షలను, ఆశలను నెరవేర్చలేకపోయిందన్నారు. ప్రజలు మార్పుకోరుతున్నదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగితేనే ఏర్పడిన ప్రత్యేక తెలంగాణకు సార్థకత ఏర్పడుతుందని పువ్వాడ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహరావు, బిజి క్లెమెంట్, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు దొండపాటి రమేష్, పుచ్చకాయల కమలాకర్, పుచ్చకాయల సుధాకర్, తాటి నిర్మల, గాదె లక్ష్మినారాయణ, పగిడిపల్లి ఏసు, నానబాల రామకృష్ణ, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, నూనె శశిధర్, ఎస్‌కె సైదా, బి. శ్రావణ్, బోడా వీరన్న, పి. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

**అమర వీరుల స్తూపం వద్ద నివాళి..**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిపిఐ ఆధ్వర్యంలో పెవిలియన్ గ్రౌండ్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర , జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

- సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్
- గూడూరుపాడులో ఘనంగా శ్రీనివాసరావు 17వ వర్ధంతి





**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడులోని పుచ్చకాయల శ్రీనివాసరావు స్మారక స్థూపం వద్ద ఆయన 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని పుచ్చకాయల సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎర్రజెండా చేతబట్టి పేద ప్రజల పక్షపాతిగా పుచ్చకాయల శ్రీనివాసరావు పనిచేశారన్నారు. పేద ప్రజల అండ ఎర్రజెండానే అని ముందుండి ఎన్నో పోరాటాలకు నాకత్వం వహించారన్నారు. నేటి యువతకు ఆయన జీవితం ఆదర్శమని, ఆయన ఆశయాలను సాధించిననాడే మనం అర్పించే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, గ్రామశాఖ కార్యదర్శి మారుతి రామారావు, సిపిఐ సీనియర్ నాయకులు పొడేటి అంజయ్య, పల్లపాటి అప్పారావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు బండి సాయిరాం, గ్రామ తాజా మాజీ సర్పంచ్ బండి ఉపేందర్, రైతుసంఘం నాయకులు ఎర్రబోయిన వెంకటనర్సయ్య, వడ్డేపూడి వెంకటేశ్వర్లు, దాసరిచిన్న వెంకన్న, పొడేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యూవిజన్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అబాద్ అలీ తెలిపారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తిక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన అమరులకు నివాళులర్పించారు. వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. బంగారు తెలంగాణ నిర్మాణం కోసం విద్యావేత్తల, మేధావుల ఆలోచనలు ఎంతో ముఖ్యమని ఆ మేధావులను తయారు చేసే విద్యా వ్యవస్థ సమగ్రంగా, ప్రామాణికంగా ముందుకు సాగాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, ప్రిన్సిపల్ అబాద్ అలీ, మైఖేల్, మాధవి, ఏవో వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**హార్వెస్ట్‌లో ...**

ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణోత్సవాలను ఆదివారం హార్వెస్ట్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతిరెడ్డి లు జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, హైస్కూల్ ఇంచార్జి రవికుమార్, శ్యామల, జాకీర్, సెప్ ఇంచార్జి ఉమామహేశ్వరరావు, ప్రైమరీ ఇంచార్జి మమత, స్ప్రింగ్ లీఫ్ పాఠశాల ఇంచార్జి చందన, ప్రీతి, టెండర్ రూట్స్ హెచ్‌ఎం అసీమా, అకాడమిక్ ఇంచార్జి ఉష్రశ్రీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ వాటర్ లీకేజ్ కనిపించడం లేదా..?

-వైరా రింగు రోడ్డు వద్ద భారీగా లీకేజ్ అవుతున్న త్రాగునీరు

-కలుషితం అవుతున్న నీరు





**ప్రజాపక్షం/వైరాః** వైరా నడిబొడ్డున నిత్యం వేలాది మంది నడిచే స్థానిక రింగు రోడ్డు వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం ఎదురుగా పెద్ద ఎత్తున త్రాగునీరు లీకేజ్ అవుతుంది. ఈ వాటర్ లీకేజి కనిపించడం లేదా, గత కొన్ని రోజులుగా ఇక్కడ పెద్ద గుట ఏర్పడి వాటర్ లీకేజ్ అయ్యి కలుషితమవుతుంది. ఒక్కసారి ఆ గుంటను పరిశీలిస్తే త్రాగునీరు ఏ విధంగా కలుషితం అవుతుందో అర్థమవుతుంది. ఇలాంటి లీకేజ్ అయిన త్రాగునీరు త్రాగడం వలన ప్రజల ఆరోగ్యం పాడైపోవా, ప్రజల ఆరోగ్యాల పట్ల అధికారులకు ఉన్న శ్రద్ధ ఏది ఇదేనా, ఇక్కడ లీకేజి అయినా నీరు రోడ్డు ప్రక్కన ప్రవహించకుంటూ స్థానిక బస్టాండ్ వరకు ప్రవహిస్తుంది. అధికారులు ఇప్పటకైనా జోక్యం చేసుకొని స్థానిక రిండు రోడ్డు వద్ద ఏర్పడ్డ గుంటలో కలుషితం అవుతున్న లీకేజిని పూర్తి అరికట్టి త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# వైరా రిజర్వాయర్‌లో స్విమ్మర్స్ కోలాహలం



**ప్రజాపక్షం/వైరాః** వైరా ప్రాజెక్ట్‌లో బోడేపూడి సుజల స్రవంతి పంపు హౌస్ నుండి గుట్ట దగ్గర నుండి బతుకమ్మ ఘాట్ వరకు సంవత్సరం కాలంగా ఈత నేర్చుకున్న వారు సుమారు 50 మంది పెద్దపెద్దవారు, బాలబాలికలు స్విమ్మింగ్ చేశారు. స్విమ్మింగ్ చేయడం వలన లంగ్స్ వ్యాయామం జరిగింది. సంకోచ వ్యాకోచం చెంది ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని సీనియర్లు కె.అర్జున్‌రావు, ఊరుకొండ శ్రీను, కొత్తూరు రమణ, జాలాది తిరుపతిరావు అన్నారు. ఈస ందర్భంగా వారు స్విమ్మర్లతో తెలంగాణ రాష్ట్రా ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిది. సివై.పుల్లయ్య ఈ సభను ఉద్దేశించి మాట్లాడుతూ 70 ఏళ్ల ఆటు తొలి దేశ మలిదశ తెలంగాణ రాష్ట్ర పోరాటం నిర్వహించారని, వేలాది మంది సబ్బండ వర్గాలు పాల్గొని ప్రాణ త్యాగాలు చేశారని, ఫలితంగా ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం జరిగిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు, పాలకులు అమలు చేసే వరకు పోరాటాలు భవిష్యత్తులో నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ కార్యలయంలో తహాశీల్దార్ రాంప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడీఓ కుమార్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో సిఐ రాజిరెడ్డిలు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయల్లో అధికారులు, ప్రధాన కూడలల్లో కాంగ్రెస నాయకులు, బిఆర్ఎస్ గ్రామాల్లో గద్దెవద్ద జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో ఎన్నికల డీటీ రవీందర్, ఆర్ఐ ప్రసాద్, కిరణ్, సర్వేయర్ సతీష్‌రెడ్డి, ఎస్ఐ రామారావు, ఎంపీ రాజారావు, నాయకులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హైద్రాబాద్ తరలిన నాయకులు



**ప్రజాపక్షం/దమ్మపేటః** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ ప్రేరెడ్స్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు మల్లెల రామనాథం ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా నుండి భారీగా తరలి వెళ్ళారు. దమ్మపేట మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు దమ్మపేట మండలం నుండి హాజరయ్యారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/సుజాతనగర్ః** తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సుజాతనగర్ మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా ఆదివారం నిర్వహించారు. సుజాతనగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ హెచ్ ఓ జుబేదాబేగం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ జుబేదా బేగం మాట్లాడుతూ అందరికీ 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం నీళ్లు, నిధులు, నియామకాలు అన్ని రంగాల్లో వెనుకబడటం వల్ల అనేక పోరాటాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందన్నారు. ప్రతి పౌరుడు సమ సమాజం నిర్మాణం కోసం రాష్ట్రం అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ వీరభద్రం, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ నరేష్, మోహన్, నరసింహారావు, బాలు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాంసం, వైన్స్, చేపలు మార్కెట్ల వద్ద వాహన రద్దీతో ఇబ్బందులు



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు, మర్లపాడు మద్యం దుకాణాలు పెద్ద కోరుకొండలోని చేపల మార్కెట్, కల్లూరులో చేపల మార్కెట్, మాంసము దుకాణాలు, మధిర రోడ్డులోని మద్యం దుకాణాలు వద్ద వాహన రద్దీ అధికంగా ఉండటం వాహనాలు రోడ్డుపైనే పార్కింగ్ చేయడంతో రాకపోకలకు, వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు వాహనదారులు తెలుపుతున్నారు. అదే విధంగా కల్లూరు పట్టణంలో ఫుట్ పాత్ లపై, కూరగాయ మార్కెట్లు పలు రకాల దుకాణాలు అద్దెలకు ఉండటంతో పట్టణం రద్దీగాఉండి రాకపోకలకు అంతరాయం కలగటం ఒకానొక సమయంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నవి. ట్రాఫిక్ ను నియంత్రించి ప్రమాదాలను కాపాడి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కల్లూరు మండల ప్రజలు రెవెన్యూ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పోలీస్ శాఖలకు మొరపెట్టుకుంటున్నారు.

# నేటి నుంచి పది సప్లమెంటరీ పరీక్షలు

**ప్రజాపక్షం/కల్లూరుః** పాత సమితి కేంద్రమైన కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు 3 తేదీ నుండి 12వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని ఎంఈఓ దామోదర్ ప్రసాద్ తెలిపారు. ఉదయం 9:30 నుంచి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షలకు 200 మంది విద్యార్థిని విద్యార్థులు తల్లాడ , కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పదిమంది సిట్టింగ్ స్క్వాడ్, ఇద్దరు డిపార్ట్మెంటల్‌అధికారులు పాల్గొంటున్నట్లు ఈ పరీక్షలకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్సై షాకీర్ పేర్కొన్నారు. సమయపాలన పాటించి హాజరు కావలసిందిగా అధికారులు కోరారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాపక్షం/కల్లూరుః కల్లూరులోని పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ పోరాట యోధులకు జాతి నేతలకు నివాళులర్పించారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ షాకీర్, ఎస్సీ వసతి గృహంలో స్టాలిన్, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి కృష్ణారావు, పంచాయతీరాజ్ కార్యాలయంలో రాంబాబు, ప్రభుత్వ ఆసుపత్రిలో లవన్ కుమార్ , విద్యుత్ శాఖ కార్యాలయంలో గణేష్ , రైతు వేదికలో ఏవో రూప, స్త్రీ శక్తి భవనంలో నిర్మల, ఎంపీపీ కార్యాలయంలో రఘు, పశు వైద్య శాఖలో మమత, తహశీల్దార్ కార్యాలయంలో పులి సాంబశివుడు, మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి పంతులు, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆనంద్ , ఎస్ ఈ కార్యాలయంలో ఆనంద్ బాబు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏ సి డి పి ఓ రత్తమ్మ, గురుకుల కళాశాలలో శ్రీలత, గిరిజన ఆశ్రమ పాఠశాలలో విజయనిర్మల, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయంలో లక్ష్మీ నారాయణ, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ రాజేంద్ర లు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. మరియు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, చెన్నూరు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు తబస్సు మ్ పెద్ద కోరుకొండి విద్యుత్ ఉప కేంద్రములో తిరుపతయ్య, చిన్న కోరుకొండి బిసి సంక్షేమ వసతి గృహంలో సైదులు, కల్లూరు బీసీ వసతి గృహంలో రామారావు, రైతు వేదికలలో ఏఈవోలు, ప్రాథమిక సహకార సంఘములలో సీఈవోలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరులకు నివాళులర్పించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో పలువురు ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా జాతీయ జెండా ఆవిష్కరణలు సాధారణంగా జరిగాయి.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం




ప్రజాపక్షం/వైరాః వైరాలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ప్రభుత్వ అధికారులు, స్థానిక నేతలు జాతీయ జెండాను ఎగరవేశారు. మున్సిపాల్ కార్యాలయంలో మున్సిపాల్ చైర్మన్ జైపాల్ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కమీషన్ వేణు, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పలువురు కౌన్సిలర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు, ఏసిపి కార్యాలయంలో ఏసిపి రెహమాన్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో, ఎంవిఐ కార్యాలయంలో ఎంవిఐ వరప్రసాద్, నీటిపారుదల కార్యాలయంలో డిఈ శ్రీనివాస్‌రావు, ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ మమ, ప్రభుత్వ హాస్పిటల్‌లో డాక్టర్ ఉదయలక్ష్మి , పలు ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులు, సబ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ కరుణతో పాటు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేశారు.

## ఉపాధిలో రూ.84 వేలు రికవరీ



ప్రజాపక్షం-నేలకొండపల్లి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో చేసిన తప్పులకు సంబంధించిన రూ.84.357 లను రికవరి చేయాలని డీఆర్‌డీవో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శిరిష అన్నారు. మండల కేంద్రం లోని ఈజీఎస్ కార్యాలయం లో ఆదివారం జరిగిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీ కార్యాలయం లో చేపట్టిన ఈజీఎస్ పనులకు సంబంధించిన ఆడిట్ ను నిర్వహించారు. మష్టర్లు వేయటం తో పాటు వివిధ తప్పులకు సంబంధించి రూ.43, వేలను జరిమానా విధించారు. అదే విధంగా రూ. 40,357 ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ ల నుంచి రికవరి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...మండలం లోని 32 పంచాయతీలు 956 పనులకు సంబంధించి రూ.7.62 కోట్లు, పంచాయతీరాజ్ కు సంబంధించి 160 పనులకు గాను, రూ.5.67 కోట్ల ను విలువైన పనులు చేసినట్లు తెలిపారు. గ్రామ సభలో ఏపీడీ శ్రీదేవి, ఎంపీడీఓ యర్రయ్య, ఏపీవో సునీత, ఈసీ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
- మహదేవ్ ఫిట్నెస్ అండ్ జిమ్ ప్రారంభం





ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : నిత్య వ్యాయామంతో సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్ లోని సెంట్రల్ బ్యాంక్‌పైన ఏర్పాటు చేసిన నూతన మహదేవ్ ఫిట్నెస్ అండ్ జిమ్‌ను ఎస్ఐ రామారావుతో కలిసి రిబ్బన్ కట్‌చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రస్తు సాంకేతిక యుగంలో పని బిజీలైఫ్‌లో పడి జంక్‌ఫుడ్లను తింటూ ఆరోగ్యంపై శ్రద్ధను కనబరచకుండా అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడమేనన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు వ్యాయామం చేసి సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోవచ్చు అన్నారు. జిమ్ ఏర్పాటు చేసిన నిర్వాహకుడు సల్లూరి ఫృద్వీని అభినందించారు. అనంతరం ఎస్ఐ రామారావు, దండి సురేష్, సిపిఐ నాయకులు దండి రంగారావు, వెంపటి సురేందర్లు అక్కడి పరికరాలతో వ్యాయామం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు వెంపటి రాము, కాంగ్రెస్ మండల నాయకులు వెంపటి రవి, బిజెపి పార్టీ నాయకులు నున్నా రవికుమార్, రైసింగ్ కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్, అక్రం(చోటు), సల్లూరి ఉదయ్, బుద్ధి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగఫలితం ప్రత్యేక రాష్ట్రం

**అవతరణ వేడుకల్లో రాయల నాగేశ్వరరావు**



ప్రజాపక్షం/కూసుమంచి : తెలంగాణ ఇచ్చింది... తెచ్చింది కాంగ్రెస్సేనని, ఆనాడు తెలంగాణ కోసం ఎంతోమంది అమరవీరులు ప్రాణత్యాగం చేసుకుంటూ ఉంటే చలించిపోయి. ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో రాయల నాగేశ్వరరావు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్కంటే ఒక్క కల కూడా నెరవేరలేదన్నారు. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు మట్టె గురవయ్య, ఎడవెల్లి ముత్తయ్య. జూకూరు గోపాలరావు, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకట్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, బారి వీరభద్రం, ఇంటూరి పుల్లయ్య, చంద్రమోహన్, వెంకటరత్నం, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, పెంద్ర అంజయ్య అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, బోడా శ్రావణ్, తమ్మినేని నవీన్, ఏనుగు మహేష్, ఉత్తేజ్, స్వరూప, శ్రీ కళా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, తిరుపతమ్మ, వేములసీత, చంద్రు నాయక్, కానుగుల రాధాకృష్ణ, చల్లా రామకృష్ణ రెడ్డి, తాళ్లూరి రాము, జిలానీ, మొగిలిచర్ల సైదులు, కాంపాటి రమేష్, తోట ప్రసాద్, రమాదేవి, ఎయిర్ టెల్ నరసింహారావు, ఎ.వి.నాగేశ్వరరావు, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: కొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు గడిచిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఎంపిడివో కార్యాలయంలో వైస్ ఎంపిపి మామిళ్ళపల్లి రామారావు జెండా ఆవిష్కరణ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపిడివో మహాలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెద్దిరెడ్డి గూడెం రైతు వేదికల నందు ఏఈవోలు సంధ్య, ప్రశాంత్‌లు జాతీయ ఆవిష్కరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గుంపెన కార్యాలయం నందు డైరెక్టర్ బోయినపల్లి సుధాకర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. మండలంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎర్రగుంట నందు డాక్టర్ ప్రియాంక జాతీయ జెండా ఆవిష్కరణ చేసి వందన సమర్పణ చేశారు. ఈకార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్రం కొరకు పోరాడిన అమరవీరులకు రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు ఘనంగా నివాలులర్పించారు. మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ దీపాల అలంకరణతో దశాబ్ది ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో సీఈవో వెంకటేశ్వర్లు, గిరిధవర్ మధు, పంచాయితీ కార్యదర్శులు దర్మియా, రాజకీయ నాయకులు పరసా వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, పానుగంటి రాఘవులు, చల్లా రాంబాబు, పరస మాధవరావు, గ్రామ పంచాయితీ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/కారేపల్లి : ఆంధ్రా పాలకుల చేతిలో మగ్గుతున్న స్వరాష్ట్రాన్ని సాధించడం కోసం ముందుండి నడిపిన రధసారధి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్రం సాధించడం జరిగింది. అందులో భాగంగా దశాబ్ది కాలం పూర్తి చేసుకొని ఎంతగానో అభివృద్ధి చేసుకోవడం జరిగింది. ఈ దశాబ్ది కాలంలో మన తెలంగాణ రాష్ట్రాన్ని అనేక అంశాల్లో ఆరితేరి నైపుణ్యం కలిగిన శక్తి సామర్థ్యాలు కలిగిన రాష్ట్రంగా ఎంతగానో ముందు ముందుకి ఎగబాకుతుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సింగరేణి మండలంలో సింగరేణి ఎంపిటిసి2 జడల వసంత తెలంగాణ తల్లికి పూలమాల వేసి మహిళలు కేక్‌ను కట్ చేశారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులు జడల వెంకటేశ్వర్లు, సోమందుల నాగరాజు, తోటమల్ల సాయికుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డొంకెన రవీందరర్, పేర్న వెంకటేశ్వర్లు, లీల్, గంగరబోయిన సత్యం, పోతు రాములు, ఆంగోత్ మత్తు, రామకృష్ణ, కళ్యాణ్, వార్డు మెంబర్లు, ఖమ్మం అడ్డా ఆటో యూనియన్ నాయకులు ప్రభాకర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలా జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా పోలీస్ గౌరవవందనం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో ఎస్‌పి రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్‌డిఓ విద్యాచందన, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రగతి మైదానంలో గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా స్థూపం వల్ల పూల మాలలు వేశారు.

**ఎస్పి కార్యాలయంలో...**

ఎస్‌పి కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌రిరోహిత్ రాజ్ తన సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఉన్న నాడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. సంఘ విద్రోహశక్తుల పట్ల కఠినంగా ఉంటూ సామాన్య భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్షత లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలన్నారు. సిబ్బంది, అధికారులు మరింత బాధ్యతతో పనిచేస్తూ పోలీస్ శాఖకు మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి ఆపిరేషన్స్ టి సాయిమనోహర్, ట్రైనీ ఏఎస్పి విక్రాంత్ సింగ్, డిఎస్‌పిలు రెహమాన్,సతీష్, మల్లయ్యస్వామి, సిఐలు వెంకటేశ్వర్లు, నాగరాజు, కరుమాకర్, రమేష్,శివప్రసాద్, నర్సింహారావు, కృష్ణారావు, లాల్ బాబు, నాగేశ్వరరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎందరో అమరుల త్యాగఫలం నేటి తెలంగాణ

- ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్
-ఏఎస్పి పారితోష్ పంకజ్




ప్రజాపక్షం/భద్రాచలం : సుదీర్ఘ పోరాటం, ఎందరో అమరుల త్యాగ ఫలం ఈ తెలంగాణ అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినత్సోవం సందర్భంగా ఐటిడిఏ ప్రాంగణంలోని మైదానంలో జాతీయజెండాను ఎగురవేశారు. ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర ఫలాలు మరిన్ని ఏజెన్సీ ప్రాంత ప్రజానికానికి అందాలని ఆకాంక్షించారు. గిరిజన విద్యార్థులు చదువుల్లో రానిస్తూ జీవితాల్లో స్థిర పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజు, డిడి మణెమ్మ, తానాజీ, భాస్కర్, సురేష్, అశోక్, శ్రీనివాస్, రమణమ్మ, నర్సింహారావు, ఆదినారాయణతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



**ఏఎస్‌పి కార్యాలయంలో...**

స్వరాష్ట్రంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఏఎస్‌పి పారితోష్ పంకజ్ అన్నారు. ఎన్నో బలిదానాల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. పోలీస్ శాఖ నిబంధతతో ప్రజలందరికీ సమానమైన న్యాయం అందించాలని సూచించారు. తమపర బేధాలు లేకుండా

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





ప్రజాపక్షం/బూర్గంపాడు: బూర్గంపాడు మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు నందు జాతీయ పతాకమును ఎగర వేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ ముజాహిద్, స్థానిక ఎంపిడివో కార్యాలయం నందు ఎంపిడివో జములారెడ్డి, బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి పి నిర్మల, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సుమన్, మోరంపల్లి బంజర్ పశువైద్య శాల నందు డాక్టర్ రవీందర్‌కుమార్, బూర్గంపాడు రైతు వేదిక నందు వ్యవసాయ శాఖాధికారి ఆర్ శంకర్, ఇతర పార్టీ కార్యాలయాల్లో, మండలంలో ఉన్నటువంటి గ్రామ పంచాయితీ కార్యాలయాలు, రైతు వేదికలు, ప్రభుత్వ , ప్రైవేట్ కార్యాలయాల నందు ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమాల్లో ఎంపివో సునీల్‌శర్మ, ఆర్ఐలు నరసింహారావు, ముత్తయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘు, సూరిండెంట్ రవి, ఏఈవోలు రవితేజరెడ్డి, ప్రసాద్, నాగవైష్ణవి, ఏపీవో విజయలక్ష్మి , ఏఎస్‌వో ప్రదీప్, ఉపాధ్యాయులు, టిఏలు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

ప్రజాపక్షం/ చింతకాని : మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన తల్లాడ మల్లయ్య తీవ్ర అనారోగ్యంతో పక్షవాతంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న దృష్ట్యా వారి కుటుంబానికి సుమారు రూ.20వేలు, బియ్యం, నిత్యావసర సరుకులు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగుబండి వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు, కోశాధికారి కొండా దుర్గాశంకర్, కొండా వెంకటేశ్వర్లు, తేలుకుంట్ల శ్రీనివాసరావు, శంకరరావు, ఓంకార్, బిజ్జాల విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/చంద్రుగొండ: చంద్రుగొండ మండలంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ కార్యాలయంలో జెండా ఎగరవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మాచినేని రవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి బానోత్ పార్వతిలు జెండాలను ఎగరవేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో అశోక్, బండి గోవింద్‌రెడ్డి, బోజ్యా, నరసింహారావు, వారాధి సత్యనారాయణ, ఒదుమూరి సత్యనారాయణ, చాపలమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం హనుమాన్ దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తోపుడుబండ్లు పంపిణీ



ప్రజాపక్షం/భద్రాచలం : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పరస్కరించుకుని స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చిరువ్యాపారులకు తోపుడుబండ్లు పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహలక్ష్మి మాట్లాడుతూ తోపుడుబండ్లపై వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించేవారిని ప్రోత్సహించేందుకు గానూ రూ.2 లక్షల విలువ చేసే 12 తోపుడు బండ్లు అందించినట్లు చెప్పారు. భద్రాద్రి రోటరీ క్లబ్ తోపాటు మెయినాబాద్ రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ప్రస్తుతం చాలా మంది తోపుడు బండ్లపై వ్యాపారాలు చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారని, సరైన బండ్లు లేక అద్దెలకు తెచ్చుకుంటూ వచ్చిన వచ్చే గొద్దిపాటి సంపాదనతో అద్దెలు కట్టుకుంటున్నారని చెప్పారు. వారికి ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు వారి జీవనవిధానం మెరుగుపడేందుకు తమవంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజశేఖర్, వేణుగోపాల్, రాంబాబు, మునికేషవ్, రఫీ, మధు, అజయ్, అజీమ్, చలం,శ్రీధర్‌రెడ్డి, సాంబశివరావు, నర్సింహారావు, చైతన్య, పాషా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శ



ప్రజాపక్షం/కూసుమంచి : మండలంలోని పోచారం గ్రామంలో మాజీ ఎంపీపీ రామ సహాయం వెంకట్ రెడ్డి తల్లి రామ సహాయం పద్మ (101 సం॥) మృతి చెందగా ఆమె పార్థీవ దేహానికి ఆదివారం నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, సిడిసి మాజీ చైర్మన్ జూకూరు గోపాలరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రామసాహం బాలకృష్ణారెడ్డి, పెంద్ర అంజయ్య, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం, మాజీ వైస్ ఎంపీపీ బారి శ్రీనివాస్, రాజపేట ఎంపీటీసీ మోదుగు వీరభద్రం, స్థానిక ఎంపిటిసి పుట్ట అంజయ్య, స్థానిక మాజీ సర్పంచ్ రామ సహాయం శశికళ విజయరామ్, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొని రాము సహాయం పద్మ కి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుక



ప్రజాపక్షం/కూసుమంచి : మండల కేంద్రంలోని కూసుమంచి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి ఉదయం ఎనిమిది గంటల సమయంలో వ్యవసాయ శాఖ కార్యాలయం పై జాతీయ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి జెండా వందనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలంగాణ ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగంలో అనేక రకాల మార్పులు తెచ్చి వ్యవసాయ అభివృద్ధికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పాటు పడిందని తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌లు తెలంగాణ రాష్ట్ర జండా ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అమరవీరుల త్యాగాల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అన్నారు. అనంతరం సత్తుపల్లి పట్టణం, బస్టాండ్ రింగ్ సెంటర్ లో గల తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అమరవీరుల కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలంగాణ వాదులు పాల్గొన్నారు.



**రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణి...**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లోని పేషెంట్లు కు పాలు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం, సీపీఎం, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పలగాని బాలాజీకు నివాళులు...**

పట్టణ పరిధిలోని కల్పతరు రోడ్డులో కీ.శే. పలగాని బాలాజీ మొదటి వర్ధంతి కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలగాని బాలాజీ కుటుంబ సభ్యులకు, శివాజీ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతులు మీదుగా 80 వేలు రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/ బోనకల్ :** అమరజీవి తూము ప్రకాశ్‌రావు జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని మేఘశ్రీ హస్పటల్ ప్రముఖ జనరల్ వైద్యులు టి.పవన్‌కుమార్ అన్నారు. ప్రతినెల మొదటి ఆదివారం ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపు విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ నాయకులు అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం కుటుంబీకులు ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించి పేద, మధ్యతరగతి వారికి మెరుగైన వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేస్తున్న బత్తినేని చారిటబుల్ ట్రస్టు సేవలను కొనియాడారు. అనంతరం వైద్య శిబిరంలో రోగులను పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడే మందులను రూ.100కే ట్రస్టు సభ్యులు తూము రోషన్‌కుమార్, ఆర్ఎంపిడబ్ల్యూ ఎ టిఎస్ జిల్లా



అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఏలూరు పూర్ణచంద్, దారగాని కృష్ణమూర్తి, ముక్కపాటి వీరయ్య, క్యాంప్ నిర్వాహకులు ఆకెన పవన్, యంగల గిరి, గౌతమి, విజయ, సాగర్ పాల్గొన్నారు.

# ఘనంగా టివి చౌదరి వర్ధంతి

**ప్రజాపక్షం/సుజాతనగర్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి కామ్రేడ్ టీవీ చౌదరి నాలుగో వర్ధంతి కార్యక్రమాన్ని సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న రజబ్ అలీ భవన్‌లో, సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. టీవీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి భూక్య దసురు మాట్లాడుతూ నిబద్ధతగల నాయకుడిగా టీవీ చౌదరి పార్టీ ఎదుగుదల కోసం ఎనలేని కృషి చేశారని, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కార్యదర్శిగా పనిచేశారని, టీవీ ఆశయం చాలా గొప్పదని, పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం రైతుల కోసం ఎనలేని పోరాటాలు సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సంయుక్త కార్యదర్శి కోమారి హనుమంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, ఎంపిపి భూక్యా పద్మావతి, మండల సహాయ కార్యదర్శి వేల్పుల భాస్కర్, రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి పాపా



రావు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ , ఎంపిటిసి మూడు గణేష్, సర్పంచ్ బండి రమేష్, సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు, మేకల వెంకటేష్ , దండు నాగేశ్వరరావు, గడ్డం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**ప్రజాపక్షం/కారేపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తల్లారిచంద్రప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా తెలంగాణ తల్లి ఫొటోకు పూల మాల వేసి తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తర్వాత జాతీయ



జెండాను చంద్రప్రకాష్ ఎగరవేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించిన వ్యక్తి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అని ఆయన వనపర్తి గడ్డ మీద 2000 సంవత్సరంలో 42 మంది శాసన సభ్యులతో సంతకాలు పెట్టించిమాకు తెలంగాణ రాష్ట్రం కావాలని సోనియాగాంధిని కోరారు. కాలక్రమమైన రాష్ట్ర ఆవిర్భావంలో ఆయన క్రియాశీలక పాత్ర అని గుర్తు చేశారు. అలుపెరగని ఉద్యమాలు, అలసిపోని పోరాటాలు ఎంతో మంది ఆత్మ బలిదానాలు, ప్రాణ త్యాగాల ఫలితంగా సోనియాగాంధి సాహసోపేతమైన నిర్ణయంతో తెలంగాణ రాష్ట్రం 2014 జూన్2న రాష్ట్రం సిద్ధించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, మేదరి టోని, సురేందర్, మనియార్, ధరావత్ వినోద్, హీరాలాల్, భీముడు, వీరభద్రం, మల్లేష్, షేక్ షఫి, గోపాల్, ఆలోత్ ఈశ్వరి, నందరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు అదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేశారు. భక్తరామదాసు సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. పదో తరగతి ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ అధ్యక్షడు పొన్నగాని శ్రీనివాస్, తెల్లగొర్ల లింగస్వామి, రేలా నరసింహారెడ్డి, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని పైనంపల్లి సోసైటీ లో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు జాతీయ జెండా ను ఎగురవేశారు. పలు ప్రభుత్వ , ప్రవేట్ కార్యాలయాలలో రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించారు.

# పొంగులేటి పర్యటనను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మండలం లోని జరిగే పర్యటన ను విజయవంతం చేయాలని మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.....మండలంలో సోమవారం కొత్తకొత్తూరు, మంగాపురం, రాయగూడెం, అప్పలనరసింహాపురం, కొంగర, కట్టుకాచారం, బుద్ధారం, చెరువుమాధారం, రాజారాంపేట, ఆజయ్‌తండా, బైరవునిపల్లి, తిరుమలాపురం, పైనంపల్లి, రామచంద్రాపురం, సుర్ధేపల్లి, మంద్రాజుపల్లి, చెన్నారం గ్రామాలలో పర్యటించనున్నట్లు తెలిపారు. అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకుంటారని , ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కావునా పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/ చింతకాని :** చింతకాని మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చింతకాని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి పూర్ణయ్య, ఐకెపి కార్యాలయంలో ఎపిఎం తిరుమలరావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎఓ నాగయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నాగుల్‌మీరా, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ అల్తాఫ్, రైతు వేదికలో ఎఇఓ రజిత, చింతకాని పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి శివమ్, గ్రామా పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి, జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శిక్షణా కేంద్రంలో సిటిసి ప్రిన్సిపల్, అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్, సిటీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏఆర్ ఏసిపి సుశీల్ సింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్, అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు, ఏఎస్పి అవినాష్, ఏసిపిలు రమణమూర్తి, వెంకటేష్, రవి, మల్లయ్య, సాంబరాజు, నర్సయ్య, సుశీల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సుతారి మేస్త్రికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/కారేపల్లి:** ఆదివారం క్యాబిన్ బజార్‌కు చెందిన సుతారి మేస్త్రి సయ్యద్ మైబల్లిసాహెబ్ ఇటీవల పక్షవాతంతో బాధపడుతున్న దిక్కున చూడగా పరిస్థితి ఉండడంతో వారు పరిస్థితిని తెలుసుకొని షేక్ గౌసుద్దీన్ వారు కుటుంబాన్ని ధైర్యం కల్పించారు. వారి కుటుంబాన్ని ఆదుకోవాలని గౌసుద్దీన్ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు బియ్యం, ఆర్థిక సహాయం రూ.3వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమనాయకులు డాక్టర్ సాధికాలి, ఎండి.ఖైలియుల్లాఖాన్, సోమందుల నాగరాజు, సద్దాం హుస్సేన్, అబ్దుల్ వాహెబ్‌పాషా, ఫిరోజ్, పాషా, ముస్తాక్, సోను మోసిన్, కొడివేలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌ను కలిసిన మదన్‌లాల్



**ప్రజాపక్షం/కారేపల్లి:** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర భవన్‌లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను వైరా నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ కలిసి జిల్లా రాజకీయాలు, నియోజకవర్గ రాజకీయాలు పార్టీ అభివృద్ధి గురించిచర్చించడం జరిగింది. కెటిఆర్ మాట్లాడుతూ అన్ని వేళలా అన్ని విధాలుగా నేను అండగా ఉంటానని మండలాలకు భరోసా కల్పించాడు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాలు లేని స్వేచ్ఛాయుత పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, అలాంటి తెలంగాణ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో అయిన జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో నేటి తెలంగాణ రాష్ట్రం పోరాటంలో మృతి చెందిన అమరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో దేశంలోను, రాష్ట్రంలోను స్వేచ్ఛ లేని నిర్బంధాలతో కూడిన పాలన సాగిందన్నారు. కార్మికులు, కర్షకులు, కష్టజీవులు, ఉద్యోగులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచడమే నేరంగా ప్రభుత్వాల పనితీరు కొనసాగిందన్నారు. ప్రజాస్వామ్యం ఖూని చేయబడిందని, పరిస్థితుల్లో మార్పు రాకుంటే ఉద్యమాలే ఆయుధంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్రం కోసం జరిగిన పోరులో అగ్రభాగాన నిలిచింది సిపిఐనేనని, ఉద్యమాన్ని తారాస్థాయికి చేర్చి ప్రజల్లో, కేంద్రంలో కదలిక తెచ్చింది సిపిఐనేనన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆ ఉద్యమ ఫలాలను ప్రజల దరి చేర్చే విధంగా ఉద్యమాలతో ప్రభుత్వాలపై ఒత్తిడి చేసే బాధ్యతను సిపిఐ స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి.వీరస్వామి, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, నాయకులు పిడుగు శ్రీనివాస్, యూసఫ్, ధర్మరాజు, నాయకులు నేరెళ్ల రమేష్,ఐ త్తుల సురేష్, భాగ్యలక్ష్మి, మేదిని లక్ష్మి, కాటూరి రాము, లక్ష్మీ నారాయణ, పుణ్ణంసింగ్, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మధిరలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మధిర తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపాల్టీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా, విద్యుత్‌శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ ఎం.అనురాధ, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి మెండెం లలిత జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇన్‌చార్జి వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, టిడిపి పార్టీ కార్యాలయం పట్టణ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు, మడుపల్లి అజయ్ భవన్‌లో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, మధిరలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెఏసి నాయకులు, వివిధ సంఘాల నాయకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, వివిధ సంఘాల నాయకులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక క్రీడా రంగాలపై దృష్టి సారించాలి



## సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా

**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** విద్యార్థులు, యువకులు చదువులకే పరిమితం కాకుండా సాంస్కృతి క్రీడా రంగాలపై దృష్టి సారించి సమాజం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం ఫిల్మ్ యాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మశాలి భవన్ నందు ఏర్పాటు చేసిన అండర్25 ఉమ్మడి జిల్లాస్థాయి నృత్య పోటీలను ఆదివారం జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ జిల్లాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కళాకారులకు కొదవలేదని, జాతీయ, అంతర్జాతీయ రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాలు సాధించిపెట్టారని, మరింతగా ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో జిల్లాకు తగిన గుర్తింపు తెస్తారని, ఆ వైపుగా ప్రతిఒక్కరం కృషి చేయాలని కోరారు. పిల్లలను చదువులకే పరిమితం చేయకుండా సాంస్కృతి క్రీడా రంగాల వైపు వారి పిల్లలను ప్రోత్సహించాలని తల్లి దండ్రులకు, విద్యాసంస్థలకు ఆయన సూచించారు. విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించేందుకు కెఎఫ్ఏఏ ముందుకు రావడం అభినందనీయమని, వీరికి అన్నివిధాలా సహకారాలు అందిస్తామని, ఇలాంటి పోటీలు విద్యార్థులు, యువకుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రభురాజ్, కొచ్చెర్ల జోసెఫ్, వినయ్, భవాని, శ్రీలక్ష్మి, ప్రసాద్, శ్యామ్, ప్రవీణ్‌కుమార్, వెంకటేష్, దుర్గ, అరుణ్, పుష్కల్ పాల్గొన్నారు.

# ప్రముఖ వైద్యురాలు లక్ష్మీనర్సమ్మ మృతి



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలోని భార్గవి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు , ప్రముఖ వైద్యురాలు లక్ష్మీ నర్సమ్మ ఆదివారం మృతి చెందారు. మధిర పరిసర ప్రాంత ప్రజలకు దశాబ్దాలుగా స్త్రీల వైద్య నిపుణురాలిగా లక్ష్మీ నర్సమ్మ తన విలువైన సేవలందించారు. మధిర పరసర ప్రాంతాల్లో మహిళా వైద్యులుగా దివంగత డాక్టర్ వసంతమ్మ తర్వాత డాక్టర్ లక్ష్మీ నర్సమ్మ ఎంతో పేరుప్రఖ్యాతలు సంపాదించుకున్నారు ఈమె అకాల మృతి పట్ల మధిర పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఈ ప్రాంత ప్రజలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. వైద్యురాలిగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సారపాకలో గల బ్రిలియంట్ స్కూల్, జూనియర్ కాలేజ్ నందు తెలంగాణ రాష్ట్రా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం బిఎన్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ అవతరణ చారిత్రాత్మక ఘట్టమని, తెలంగాణ ప్రజలంతా ముక్తకంఠంతో కోరి సాధించుకున్న ఒక అపూర్వ విజయమని తెలిపారు. దేశానికే దిక్సూచిగా ప్రగతి ప్రస్థానాన్ని తెలంగాణ రాష్ట్రం కొనసాగిస్తుందన్నారు. ఇంత గొప్ప విషయాన్ని సాధించినందుకు ప్రతి ఒక్క తెలంగాణా బిడ్డ గర్వించాలన్నారు. మున్ముందు అన్ని రంగాల్లో కూడా ముందుండాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

# ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను రేకెత్తించిన 1969 ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి వారిని అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద 1969 ఉద్యమకారులతో కలిసి అమరవీరులకు నివాళులు అర్పించారు. నాటి ఉద్యమంలో పాల్గొన్న పలువురిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ వివక్షతకు గురవుతున్న తెలంగాణ లో 1969లో జరిగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే 2009లో తారాస్థాయిలో ప్రారంభమైన ఉద్యమానికి స్ఫూర్తి అని అన్నారు. నాడు ఉద్యమం లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదే కాదన్నారు. తెలంగాణ ఉద్యమానికి భీజం పోసిన నాటి ఉద్యమకారులని తెలంగాణ సమరయోధులుగా గుర్తించి పెన్షన్, గృహవసతి, రైతులు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మ్యాథ్యూస్, కందుకూరి మదనయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు



**ప్రజాపక్షం/ గుండాల :** మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరులను స్మరిస్తూ జోహార్లు అర్పించి , ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఇమానియల్ పతాకావిష్కరణ చేయగా , ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ముక్తి సత్యం, పోలీస్ స్టేషన్లో సిఐ రవిందర్, పిఎసిఎస్‌లో రాంబాబు, పంచాయితీ కార్యాలయంలో ప్రత్యేకాదికారి రామోహన్‌సింగ్, అంగన్‌వాడి కేంద్రాలలో అంగన్‌వాడి టీచర్స్, ప్రభుత్వ పాఠశాల్లో పాఠశాలల ప్రదానోపాధ్యాయులు పతాకావిష్కరణ గావించారు.

# కేసిఆర్ పాలనలో అద్భుత ప్రగతి



## - ఏపిలో కలిపేందుకు కుట్రలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** పదేళ్ల కేసిఆర్ పాలనలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించిందని బిఆర్ఎస్ నాయకులు తాండ్ర రమణారావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ సెంటర్‌లో జాతీయ జెండాను నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఎగురవేశారు. సీనియర్ నాయకులు మానె రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాండ్ర రమణారావు మాట్లాడుతూ కేసిఆర్ పదేళ్ల పాలనలో స్వరాష్ట్ర అద్భుత ప్రగతి సాధించిందన్నారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ ఇప్పుడు మళ్లీ బీదబారి కనిపిస్తోందన్నారు. కొందరు తెలంగాణను తిరిగి ఆంధ్రాలో కలిపేందుకు కుట్రలు చేస్తున్నారని, వాటిని సాగనిచ్చేదే లేదన్నారు. త్వరలో కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ అధికారం చేపడుతుందని, ప్రతీ ఒక్కరి ఆంకాక్షలు నెరవేరుతాయని చెప్పారు, కల్లబొల్లి మాటలతో అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇ చ్చిన హామీలను నిలబెట్టుకోకుండా వాయిదాలు పెట్టుకుంటూ వస్తోందని, అతి కొద్ది కాలంలోనే కాంగ్రెస్ పరిపాలన విధానం ప్రజలు అర్ధమైందన్నారు. త్వరలో మంచిరోజులురాబోతున్నాయని జోశ్యం చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆకోజ్ సునీల్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, పడిసిరి శ్రీనివాస్, విశ్వనాథ్, నర్సింహులు, కోలా రాజు, శివ, డానియేల్ ప్రదీప్, రామకృష్ణ, కల్లూరి శ్రీరాములు, గోపి తదితరులతో పాటు పలువురు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండలవ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు దిద్ది విద్యుత్ దీపాలు వెలిగించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జాతీయ జెండాను ఎగరవేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై బాదావత్ రవి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో రమేష్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో నర్సింహారావు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రాములు, సొసైటీ కార్యాలయంలో సిఈవో నాగలక్ష్మి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూరాకుల సైదయ్య,జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కొండయ్య, ఆయా పంచాయితీ కార్యాలయాల్లో కార్యదర్శులు జెండా ఎగరవేశారు.

# పార్లమెంట్ ఫలితాలపై ఉత్కంఠ



**- సోషల్ వెల్ఫేర్ స్కూల్లో కౌటింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి**
**- విధుల్లో 440 సిబ్బంది**
**- 1809 పోలింగ్‌బూత్‌లు, 14 టేబుళ్లు,129 రౌండ్‌లు**
**- ఫలితాలపై అభ్యర్థులు, నేతల్లో టెన్షన్**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. కౌటింగ్‌కు ఇంకా కేవలం ఒకే ఒక్కరోజు గడువు ఉండటంతో నేతల్లో హై టెన్షన్ మొదలైంది. ఎన్నికల లెక్కింపుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట,ములుగు తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గాలు ఉన్నాయి. పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన మహబూబాబాద్‌లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాగనుంది. ఇప్పటికే సిబ్బంది శిక్షణ పూర్తి చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు లెక్కింపు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆయా పార్టీల ఏజెంట్ల సమ్క్షంలోనే సెగ్మెంట్‌ల వారీగా లెక్కింపు తతంగం కొనసాగనుంది. సమయం దగ్గర పడటంతో పోటీ చేసిన అభ్యర్థులతో పాటు ఆయా పార్టీల నేతల్లో టెన్షన్ మొదలైంది. ఈ ఎన్నికల్లో అత్యధికంగా మహిళలు తమ ఓటును వినియోగించుకోవడంతో ఫలితాలపై ఆసక్తి నెలకొంది.

**కౌటింగ్ అక్కడే ...**

మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు గానూ భద్రాద్రి కొత్తగూడె ం జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉన్నాయి. దీంతో వీటి కౌటింగ్ కూడా అక్కడే జరగనుంది. గత నెల 13న ఎన్నికలు ముగియగానే మొత్తం ఈవిఎంలను నియోజకవర్గాల వారీగా మహబూబాబాద్‌లోని కౌటింగ్ సెంటర్ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌కు తరలించారు. సిసి కెమోరాల నిఘాతో పాటు కేంద్రభద్రత బలగాల పటిష్ట బందోబస్తు నడుమ ఉన్నాయి. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో పాటు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవిఎంలను తెరిచి లెక్కిస్తారు.

**కౌటింగ్‌కు 440 మంది సిబ్బంది...**

పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం 440మంది సిబ్బందిని వినియోగిస్తున్నారు. ఉ.6 గం.లకే విధులకు హాజరు కావడంతో పాటు మాక్ కౌటింగ్ నిర్వహించిన పిదప, ఏజెండ్ల సమక్ష్యంలో తొలూత ఉ.8 గం. నుండి పోస్టల్ బ్యాలెట్లను లెక్కించనున్నారు. ఆ తర్వాత పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవిఎంలను రౌండ్‌ల ప్రాతిపదికన లెక్కిస్తారు. పూర్తి స్థాయిలో సిబ్బందిని వినియోగించడంతో పాటు లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందో బస్తు ఏర్పాటు చేస్తున్నారు. లెక్కింపులో భాగంగా మొత్తం 14 టెబుళ్లను వినియోగించనున్నారు. వీటిలో 4 పోస్టల్ బ్యాలెంట్‌కు వినియోగించనున్నారు. మొత్తం 1809 పోలింగ్ బూత్‌లకు గానూ 129 రౌండ్ల లెక్కింపు కొనసాగనుంది. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న చోట ఎక్కువ , తక్కువ ఉన్న చోట తక్కువ వాడనున్నారు.

**నియోజకవర్గాల వారీగా ఫలితాలు ...**

129 రౌండ్లకు గానూ ప్రతీ రౌండ్‌లో ఫలితాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రకటించడంతో పాటు రౌండ్ వారీగా పార్లమెంట్ సెగ్మెంట్ ఫలితాలు ఇవ్వనున్నారు. ఉ.8 గం. నుండి కౌటింగ్ చేపట్టిన సాయంత్రం 3 గం. వరకు పూర్తి ఫలితాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఫలితాల కోసం పెద్దఎత్తున కౌంటింగ్ సెంటర్లకు ఆయా పార్టీల వారు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆంక్షలు విధించారు.

**ఉత్కంఠ...**

పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడేందుకు ఇంకా ఒక్కరోజు మాత్రమే సమయం ఉండటంతో పోటీ చేసిన అభ్యర్థులు పెద్ద ఎత్తన ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్, బిజేపి, బిఆర్ఎస్ పార్టీలు పోటీ దారులు కాగా, ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య పోటీ ఉండనుందిఈ సారి మహిళలు, యువకులు పెద్ద ఎత్తున ఓట్లు వినియోగించుకోవడంతో కొంత గెలుపుపై ఆయా అభ్యర్థుల్లో ధీమా వ్యక్తమవుతోంది. కొన్ని వర్గాల ఓట్లు గుండుగుత్తాగా పడటం వల్ల గెలుపు ఓటములపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఫలితాలు తమకు అనుకూలంగా వస్తే విజయోత్సవాలు చేసుకునేందుకు కూడా అభ్యర్థులు సిద్దమవుతున్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున బానా సంచాలు కొనుగోలు చేశారు. థవుజండ్ వాలాలను పెద్ద సంఖ్యలో కొని పేల్చేందుకు సిద్ధంగా ఉంచారు. మరో ఒకే ఒక్కరోజులో ఎవరు గెలుస్తారో ఫలితాలు తేల్చనుండగా ప్రధాన పోటీ దారులతో పాటు ఆయా పార్టీల నేతలు, కార్యకర్తల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# ప్రమాదం కాదు హత్యే..

**పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల ఆందోళన**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తమ కుమార్తె, మనవరాళ్లు ప్రమాదంలో మరణించ లేదని తమ అల్లుడే హత్య చేశాడని సత్వరం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాధితులు రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ఎదుట ఆదివారం ఆందోళన నిర్వహించారు. అల్లున్ని అదుపులోకి తీసుకుని అతనిపై హత్యా నేరం క్రింద కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే.... రఘునాథపాలెం మండలం బావోజీ తండాకు చెందిన డాక్టర్ ప్రవీణ్, ఇద్దరు కుమార్తెలు, భార్య తో కలిసి వెళ్తుండగా కారు చెట్టుకు ఢీకొన్న ఘటనలో ఇద్దరు కుమార్తెలు, భార్య మృతిచెందిన విషయం విధితమే. అయితే ఇది ప్రమాదం కాదని హత్యకు అల్లుడే పాల్పడ్డాడని పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. తన కుమార్తెను గత కొంత కాలంగా వేధిస్తున్నాడని మగ పిల్లలు లేరని ఇబ్బందులు పెట్టేవాడని మరో మహిళతో అక్రమ సంబంధం ఏర్పరచుకుని ఈ హత్యలకు పాల్పడ్డాడని వారు ఆరోపించారు. మృతురాలు కుమారి ఘటన జరిగిన రోజు కూడా తల్లి, సోదరుడు, సోదరితో వేధింపుల గురించి చెప్పిందని వారు ఈ సందర్భంగా పోలీసుల దృష్టికి తీసుకు వచ్చారు. తమ అల్లున్ని అదుపులోకి తీసుకుని విచారణ జరిపించాలని మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. రఘునాథపాలెం సిఐ శ్రీహరి బాధితులతో మాట్లాడుతూ గాయాలతో ఆసుపత్రిలో ఉన్నాడని ప్రమాదం పై అనుమానం ఉంటే ఫిర్యాదు చేస్తే ప్రత్యేక విచారణ జరుపుతామని పోస్టుమార్టం రిపోర్టు తర్వాత అదుపులోకి తీసుకుంటామన్నారు. ప్రవీణ్ గాయపడలేదని బయట తిరుగుతున్నాడని వారు ఈ సందర్భంగా పోలీసుల దృష్టికి తీసుకు వచ్చారు. పెద్ద సంఖ్యలో హాజరైన బంధువులు బాధితులకు నచ్చజెప్పి అనుమానాస్పద కేసుగానే నమోదు చేశామని నివేదిక రాగానే కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

# మొక్కలు నాటి ప్రాణాలను కాపాడుకోండి




**ప్రజాపక్షం/ఏన్కూరుః** మొక్కలు నాటి ప్రాణాలను కాపాడుకోండి అంటూ మండల కేంద్రమైన ఏన్కూరులో ఓ యువకుడు ఆదివారం వినూత్నంగా ప్రదర్శన చేశాడు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎలక్ట్రీషన్ వర్కర్‌గా పనిచేస్తూ వన సేవకుడిగా గుర్తింపు పొందిన కొంటూ సాంబయ్య మొక్కలను నాటాలని ప్రజలను చైతన్యపరుస్తూ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. మొక్కలు నాటకుంటే భవిష్యత్తులో ప్రతిఒక్కరూ కృత్రిమంగా ఆక్సిజన్ సిలిండర్‌ను వీపున పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని ప్రదర్శనగా చూపించాడు. గతంలో అనేక మొక్కలు నాటుతూ పర్యావరణపై ప్రజలను చైతన్యవంతులుగా చేశారు. ఇప్పటికే వివిధ గ్రామాల్లో మొక్కలు నాటుతూ గుట్టలపై వివిధ రకాల విత్తనాలు చల్లుతూ పచ్చదనాన్ని దాటుతున్న కొంటు సాంబయ్యను పలువురు అభినందిస్తున్నారు.

# ఆదర్శప్రాయుడు పర్సా

**-శతజయంతి ఉత్సవ సభలో పోతినేని**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ శాసన సభ్యుడు పర్సా సత్యనారాయణ ఆదర్శప్రాయుడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తెలిపారు. కార్మికోద్యమ నిర్మాత, సిపిఎం నాయకులు పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవ సభ ఆదివారం ఖమ్మం సుందరయ్య భవన్‌లో జరిగింది. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో సుదర్శన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మికోద్యమ చరిత్రలో పర్సా కీలక భూమిక పోషించారని సిపిఎం ఏర్పాటులో ఘనత వహించిన ఎనిమిది మందిలో రాష్ట్రంలో పర్సా ఒకరని ఆయన తెలిపారు. సిఐటియు ప్రారంభం నుండి ఉద్యమం లో పనిచేస్తూ మార్గదర్శిగా నిలిచి ఆదర్శవంతమైన జీవితం గడిపారన్నారు. పర్సా సత్యనారాయణ ఎన్ని సమస్యలు ఎదురైనా చెక్కుచెదరని వ్యక్తిత్వంతో జీవించారని శాసన సభ్యులుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని సుదర్శన్ తెలిపారు. పర్సా లాంటి నేతల స్ఫూర్తితో ప్రజా ఉద్యమ నిర్మాణం జరగాలని ముఖ్యంగా సింగరేణి కార్మిక ఉద్యమ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిదన్నారు. 1964, 1967లో పార్టీ చీలిక సందర్భంగా ఆయన పోషించిన పాత్ర మరువ లేనిదన్నారు. శత జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుని భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, నాయకులు ఎం. సుబ్బారావు, వై. విక్రం, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, మనోహర్, ఆర్. ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో గంజాయి పట్టివేత



**ప్రజాపక్షం/ ఖమ్మం :** పాల్వంచలో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం పాల్వంచలోని సి కాలనీ గేటు వద్ద ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు సోదాలు చేశారు. వారి వద్ద నుంచి ఏడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 7లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# కిన్నెరసాని ప్రాజెక్టు నీళ్లలో దూకిన ఓ మహిళ

ప్రజాపక్షం/ ఖమ్మం : కిన్నెరసానిలో దూకి ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. బోటు సిబ్బంది వెంటనే స్పందించి నీళ్లలో దూకి ఆమెను రక్షించారు. మహిళను పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. పాల్వంచ పోలీసులు ఆమె కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మహిళ ప్రాణాలు కాపాడిన బోటు సిబ్బందిని పలువురు అభినందించారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతకావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మంజు భార్గవి, జెడ్‌పిటిసి హనుమంతరావు, వైస్ ఎంపిపి రేసు ఎల్లయ్య, ఎంపిడివో ఆర్ రమాదేవి, ఆళ్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్ధార్ శకుంతల, మర్కోడు మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో మండల పంచాయితీ అధికారి, గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి బత్తిన శ్రీనివాసరావు, ఐకెపి, విద్యుత్ శాఖ, వైద్యశాఖలో డాక్టర్ రేవవత్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రతీష్, పోలీస్ సిబ్బంది, పెద్ద వెంకటాపురం గ్రామ పంచాయితీలో గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి , రాయపాడు గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి డిప్యూటీ తహసీల్దార్ అనూష, హైస్కూల్, మండలంలో అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్యదర్శులు జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు, మండల పరిషత్‌లో మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల నాయకులు, మాజీ ఎంపిపి పడిగ సమ్మయ్య జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి పెండకట్ల పాపారావు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సాధానందచారి, మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, కన్వీనర్లు కో కన్వీనర్, మండల స్థాయి నాయకులు బుర్ర వెంకన్న, తులం మూత్తి, లింగం, కరకపల్లి సుధాకర్, నరసింహారావు, ఎర్రయ్య, అలీం, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.